క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పంపిణీ చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మైనారిటీ జిల్లా నాయకులు ఆయూబ్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉగాది కవి సమ్మేళనం

మహబూబాబాద్ రూరల్: అంతర్జాతీయ సాహితి సంస్థ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10గంటలకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శోభకృత్ ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ మంగళవారం తెలిపారు. జిల్లాలోని కవులు, సాహితి ప్రియులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వివరాలకు గుర్రపు సత్యనారాయణ 98499 82452 నంబరును సంప్రదించాలని తెలిపారు.

ఉగాది శుభాకాంక్షలు



మహబూబాబాద్ రూరల్: ఉగాది పర్వదినం సందర్భంగా మానుకోట పార్లమెంట్ ప్రజలకు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. రైతులు, కార్మికులు, వ్యాపార వాణిజ్యవేత్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, అందరి జీవితాలు శోభాయమానం కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

క్షయవ్యాధి నిర్మూలన అందరి బాధ్యత



నెల్లికుదురు: అందరు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే క్షయ వ్యాధి నిర్మూలన సులభతరమని మండల వైద్యాధికారి వంశీకృష్ణ ప్రజలను కోరారు. క్షయవ్యాధి నివారణ విభాగం, బ్రేకింగ్ ద బ్యారియర్స్ ప్రాజెక్టు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలనపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు.

చిల్లర కాంటాలను అరికట్టాలి



నెహ్రూసెంటర్: రైతును దోచుకుంటున్న చిల్లర కాంటాలను అరికట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో పార్టీ నాయకుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా యాకయ్య మాట్లాడుతూ.. మార్కెట్‌కు సెలవులు ఉన్న నేపథ్యంలో రైతులు తీసుకువచ్చే పంటలను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ, సరైన తూకం వేయకుండా ఆర్థికంగా రైతులకు నష్టం చేస్తున్నారని అన్నారు. రైతులను మోసం చేస్తున్న చిల్లర కాంటాల నిర్వాహకులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని రైతులను కాపాడాలని అన్నారు. సమావేశంలో వెంకన్న, బాలు, సురేష్, శ్రీకాంత్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలి

కొత్తగూడ: 50ఆకుల తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలని సీపీఐ(ఎంఎల్), న్యూడెమోక్రసీ నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు శ్రీశైలం మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా తునికాకు సేకరణ రేట్లు పెంచాలని కోరారు. ఆకు సేకరణ సమయంలో ప్రమాదం జరిగిన వారికి రూ.5లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యుగెందర్, బుచ్చిరాములు, సోమన్న, మహేష్, దేవేందర్, రాంచంద్రు, సురేందర్ పాల్గొన్నారు.

ఠానునాయక్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

డోర్నకల్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఠానునాయక్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని గిరిజన సంఘం మండల నాయకులు ఆంగోత్ ధన్‌సింగ్ అన్నారు. మండలంలోని జోగ్యాతండాలో మంగళవారం ఠాణునాయక్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాంబాబు, రమేష్, నాయకులు శ్రీనివాస్, కిషన్, రవి, శంకర్ పాల్గొన్నారు.

ప్రజలను మోసగించిన ప్రభుత్వాలు

● కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి

కేసముద్రం: ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో, ఏ ఒక్కటి అమలుచేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను నిలువునా మోసగించాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు మురళీనాయక్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని రంగాపురం, సర్వాపురంతండా జీపీ, బిచ్చానాయక్‌తండా జీపీ శివారు రాజీవ్‌నగర్‌తండాలలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు



రంగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గుగులోతు దస్రూనాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ బండారి వెంకన్న, చిర్రగాని సారయ్య, కూరెల్లి సతీష్, ఎంపీటీసీ బాలునాయక్, గొల్లపల్లి రాజేశ్వరి, సోమయ్య, మాలు, జానీ, జనార్దన్, ధన్‌సింగ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములను లాక్కోవడం సరికాదు

ఇనుగుర్తి మండల కేంద్రంలో గత 70ఏళ్లుగా పేద రైతులు సాగుచేసుకుంటున్న భూములను, డబుల్ బెడ్రూం ఇళ్ల పేరా లాక్కోవడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, నాయకుడు మురళీనాయక్ అన్నారు. మంగళవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతులు సాగుచేసుకునే భూమిని సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. మాస్‌కుంట తండాకు చెందిన గిరిజనులకు డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించాలంటే వేరే స్థలంలో నిర్మించాలని, కాని పేద రైతులైన దుంపల రాజాలు, లింగయ్య, రవిలకు చెందిన భూమిని అధికారులు లాక్కోవాలని చూడటం సరైంది కాదన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, అశోక్‌గౌడ్, బాబురావు, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌ను తొలగించాలి

మహబూబాబాద్ అర్బన్: 30లక్షల మంది నిరుద్యోగుల మధ్య నోట్లు మట్టి కొట్టిన టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే తొలగించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి మదర్‌థెరిస్సా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. ఈసందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌ను అంధకారం చేసిన వారిపై చర్య తీసుకోవాలని, నష్టపోయిన నిరుద్యోగులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

కార్యక్రమంలో ఉపేందర్, పరుశరాములు, లక్ష్మణ్, నాగరాజు, శ్రావణ్, అచ్చయ్య, కృష్ణమూర్తి, ఉపేందర్, విజయ్‌కాంత్, తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గూడూరు: మండల కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయం సమీపంలోని రైస్ మిల్లులో పేకాట ఆడుతున్న ఐదుగురిని మంగళవారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై దిలీప్ తెలిపారు. వారి సెల్‌ఫోన్‌లతో పాటు రూ.1000 స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దిలీప్ తెలిపారు.

పీహెచ్‌సీలో చోరీ

గూడూరు: మండలంలోని తీగలవేణి పీహెచ్‌సీలో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చోరీకి పాల్పడి టీవీ, సీపీయూ అపహరించుకుపోయారని ఎస్సై దిలీప్ తెలిపారు. వివరాల ప్రకారం శనివారం విధులు ముగించుకున్న పీహెచ్‌సీ సీనియర్ అసిస్టెంట్ ఆస్పత్రికి తాళం వేసి వెళ్లాడు. సోమవారం ఉదయం వచ్చి చూసేసరికి తాళం పగులగొట్టి ఉంది. టీవీ, సీపీయూ కనిపించకపోవడంతో అధికారులకు తెలిపి, మంగళవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గ్రామాలను అందంగా తీర్చిదిద్దుదాం

దంతాలపల్లి: మండలంలో ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చి దిద్దుదామని ఎంపీపీ ఓలాద్రి ఉమామల్లారెడ్డి అన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా మండలంలోని మోడల్ గ్రామంగా ఎన్నికైన రామానుజపురం గ్రామాన్ని మంగళవారం స్వచ్ఛభారత్ బృందంతో కలిసి సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగయ్య, మండల రైతు కోఆర్డినేటర్ మల్లారెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్లు శ్రావణ్, రవికుమార్, మండల పంచాయతీ అధికారి అప్సర్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



మరిపెడ రూరల్‌లో శిశు మాసోత్సవాలు..

మరిపెడ రూరల్: చిరుధాన్యాలతో సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని మరిపెడ ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష అన్నారు. మరిపెడ మండలం బుర్హాన్‌పురం, బాల్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం–2023, మహిళ, శిశు మాసోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మచ్చ ఉమా, అజ్మీర జిక్కినారాయణ, కార్యదర్శులు మంజుల, దశరథ, ఏఎన్ఎంలు మోహినమ్మ, లలిత, సీపీ పద్మ, సీహెచ్ శైలజ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కురవి: చిరుధాన్యాలను తినడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందని గుండ్రాతిమడుగు(విలేజి) సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం శిశు మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వహిదాబేగం, వార్డు సభ్యులు బస్వభవాని, జాఫర్‌ఖాన్, రాజు, కార్యదర్శి రాము, ఏఎన్ఎం సక్సేనా, అంగన్‌వాడీ టీచర్లు సులోచన, జ్యోతి పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నెల్లికుదురు: జిల్లాలో ఇటీవలే కురిసిన భారీ వడగండ్ల వర్షాలకు మొక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోతు రాములు నాయక్ డిమాండ్ చేశారు. మండలంలోని బంజర గ్రామంలో నేట మట్టమైన గిరిజన రైతు మొక్కజొన్న పంటను పార్టీ బృందం మంగళవారం పరిశీలించారు. ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు

గార్ల: అకాల వర్షాలకు మిర్చి, మొక్కజొన్న, మామిడి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంతో జంపాల వెంకన్న, పోతుల నర్సింహరావు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డితో పాటు



నెల్లికుదురు: పంటను పరిశీలిస్తున్న నాయకులు

వ్యవసాయ అధికారులు మంగళవారం ధ్వంసమైన పంటలను స్థానిక సర్పంచ్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, జీపీ కార్యదర్శి మురళి, రైతులు పాల్గొన్నారు.

పంట నష్టంపై అంచనా వేస్తున్న అధికారులు

కొత్తగూడ: నష్టపోయిన పంట వివరాలు, పట్టా, హక్కు పత్రము, రైతు పేరు, విస్తీర్ణం లాంటి వివరాలు సేకరించి కలెక్టర్‌కు నివేదిక పంపిస్తున్నట్లు తహసీల్దార్ చందా నరేష్ మంగళవారం తెలిపారు. ఏఓ ఉదయ్, డీటీ నర్సయ్య, ఏఈఓలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం


తహసీల్దార్‌కు వినతి

నర్సింహులపేట: అకాల వర్షానికి పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం డిమాండ్ చేస్తు మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వివేక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జినుకల రమేష్, సర్పంచ్ సామిరెడ్డి, రామకృష్ణ, రాజశేఖర్, రజినికాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

మహబూబాబాద్: జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులను, 24వ వార్డు పరిధిలో నిర్మాణం చేస్తున్న వైకుంఠధామం పనులను మంగళవారం చైర్మన్ పరిశీలించాడు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నరాణి, ఏఈ సురేష్, మార్నెని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం



డోర్నకల్: కౌమార దశ నుండే బాలికలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీటీం ఎస్సై సునంద కోరారు. మండలంలోని చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌లో మంగళవారం మహిళా రక్షణకు సంబంధించిన చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడుతూ బాలికలు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా డయల్ 100, 1098 ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను, తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు సొమ్ము ఇప్పించాలి

బయ్యారం: రాష్ట్ర ప్రభుత్వం పంటల సాగు నిమిత్తం ఇస్తున్న రైతుబంధు సొమ్మును తమకు ఇప్పించాలని బయ్యారానికి చెందిన పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఈమేరకు రైతులు ఒక ప్రకటనను విడుదల చేశారు. యాసంగిలో తమకు రావాల్సిన రైతుబంధు డబ్బులను ఇప్పటి వరకు ఖాతాల్లో జమ చేయకపోవటంతో తాము ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు పేర్కొన్నారు. రైతులు నారాయణరెడ్డి, పెద్ద వెంకట్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సత్యనారాయణ, విద్యాసాగర్, ఉప్పలయ్య, మాధవరావు, శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

బయ్యారం: బయ్యారంలోని గాంధీసెంటర్‌లో మంగళవారం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కళాజాతా సభ్యులు తమ ఆటా–పాట ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు ప్రవీణ్‌కుమార్, వెంకన్న, రాజమౌళి, సురేష్, పండు, శ్రీను, భరత్, అశ్విని, కవిత, సింధుజ, అంజలి పాల్గొన్నారు.

లక్ష్యంతో ఉత్తీర్ణత సాధించాలి

గూడూరు: పదో తరగతి విద్యార్థులు పట్టుదలతో ఇష్టంగా చదువుతూ ప్రతీ ఒక్కరు ఉత్తమ శ్రేణిలో రాణించాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ బన్సీలాల్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ పదో తరగతి బాలికలకు మంగళవారం ఆయన పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ అందించారు. హెచ్ఎం స్వరూప, సంధ్యారాణి, జయశ్రీ, రాజ్యలక్ష్మి, సునీత, రమాదేవి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నెహ్రూసెంటర్: కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి హలావత్ లింగన్న అన్నారు. ఈనెల 25, 26, 27 తేదీలలో మంచిర్యాలలో జరుగనున్న సంఘం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను సంఘ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు కార్యక్రమంలో పర్వత కోటేష్, లక్ష్మయ్య, ఐలయ్య, కృష్ణ, వెంకన్న, సురేష్, లింగన్న, రాంమ్మూర్తి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని రామచంద్రాపురం కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా ఆరెంద్ర వెంకటేశ్వర్లు మంగళవారం ఎన్నికయ్యాడు. ఆలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో పమ్మి చిరంజీవి, కౌన్సిలర్ బుజ్జి వెంకన్న, అంబాల లక్ష్మయ్య, పురుషోత్తం, వెంకటరెడ్డి, ముక్తవరం ముక్తిబాబు పాల్గొన్నారు.

వన్యప్రాణులను రక్షించాలి

మహబూబాబాద్ అర్బన్: వన్యప్రాణులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రత్నమాల, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, యుగేంధర్, రాజేందర్, మల్లేషం, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలి

దంతాలపల్లి: మండలంలో స్థాపించిన మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 10వ తరగతి మొదటి బ్యాచ్ విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ మల్లయ్య, బాలికల ప్రిన్సిపాల్ ప్రఫుల్లాదేవి అన్నారు. మంగళవారం దంతాలపల్లి పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఎస్సై జగదీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

కేసముద్రం: మండలంలోని పెనుగొండ గ్రామ జెడ్పీహెచ్ఎస్, పీఎస్ విద్యార్థులకు, నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీనర్సయ్య రూ.20వేల విలువైన పరీక్ష ప్యాడ్‌లను, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. అదే విధంగా ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ కాశీం రూ.3వేల విలువైన జామెట్రీ బాక్సులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్‌ఏ ఫారుఖ్, నాళ్ల ప్రకాశ్, శ్రీధర్, అంజయ్య, షాహిద్‌అలీ, రవికుమార్, హుస్సేన్ పాల్గొన్నారు.

వెంకటస్వామి సేవలు మరువలేనివి

మహబూబాబాద్ అర్బన్: యూటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి అమరజీవి అప్పారీ వెంకటస్వామి సేవలు మరువలేనివి అని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మంగళవారం వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

'కంటి వెలుగు'తో అంధత్వ నిర్మూలన



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు జ్యోతిర్మయి

పెద్దవంగర: అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని జెడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని తహసీల్దార్ రమేష్‌బాబు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్‌లతో కలిసి వారు ప్రారంభించారు. ఈసందర్భంగా రామచంద్రయ్య శర్మ మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాము, శ్రీరాం సంజయ్, బోనగిరి లింగమూర్తి, డాక్టర్ ఝాన్సీ, జీపీ కార్యదర్శి వెంకన్న, అనుదీప్, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మంచి గుర్తింపు ఉండాలి

పెద్దవంగర: మనం జీవిస్తున్న సమాజంలో మనకంటూ మంచి గుర్తింపు తప్పక ఉండాలని ఎస్సై పిల్లల రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో పాత నేరస్తులు, అనుమానితులు, నేరచరిత్ర ఉన్న వ్యక్తులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మంచి మనసు ఉన్న వారికి సమాజంలో గౌరవం తప్పకుండా ఉంటుందని గుర్తు చేశారు. మీకంటూ ప్రత్యేకమైన విలువ, గౌరవం పొందాలంటే చెడు లక్షణాలను దూరం చేసి మంచి నడవడికతో సన్మార్గంలో సాగాలని సూచించారు. కార్యక్రమంలో



పాత నేరస్తులతో మాట్లాడుతున్న ఎస్సై రాజు

పోలీస్ కానిస్టేబుల్స్ సురేష్, బానోతు హీర్యా నాయక్, రాంనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కురవి: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడాన్ని బట్టబయలు చేస్తూ ప్రజలకు వివరించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రజా పోరు పాదయాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పాదయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీన కురవి మండలంలోకి పాదయాత్ర వస్తుందని, పాదయాత్రకు ప్రజలు మద్దతు పలకాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కర్నం రాజన్న, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రమేష్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



పెద్దవంగర: గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని పలు గ్రామాల్లో మంజూరైన సీసీ రోడ్లు, సైడ్ కాల్వలు, మెటల్ రోడ్ల పనులను పూర్తి చేయించాలని మంత్రి ఆదేశాలు జారీ జేసినట్లు చెప్పారు. ఇటీవల కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రయ్య శర్మ, నెహ్రూ నాయక్, సోమనర్సింహరెడ్డి, శ్రీనివాస్, సుధీర్, వెంకన్న, సంజయ్, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా..

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కంటికి రెప్పలాగా ఉంటూ కాపాడుకుంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు ఎండి. నజీర్‌అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉగాది వేడుకలు



దంతాలపల్లి: దాట్ల ప్రభుత్వ పాఠశాలలో..

దంతాలపల్లి: మండలం దాట్ల, పెద్దముప్పారం ఉన్నత పాఠశాలలలో మంగళవారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సంజయ్‌కుమార్, శంకరయ్య తోటి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలలో ఉగాది పచ్చడి చేయించి విద్యార్థులకు అందించారు. పిల్లలకు తెలుగు సంవత్సరాది గొప్పతనం గురించి తెలిపారు.

ఏకశిల హోలిఏంజిల్స్ పాఠశాలలో..



మహబూబాబాద్ అర్బన్: ఏకశిల హోలిఏంజిల్స్ పాఠశాలలో..

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని ఏకశిల హోలిఏంజిల్స్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం తెలుగు సంవత్సరాది శ్రీశోభకృత్‌నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి, ఐస్లీన్, మయూరి పాల్గొన్నారు.

కుదిరిన భూమి లీజు కౌలు ఒప్పందం

గార్ల: సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ రైల్వేట్రాక్ కింద నిర్మాణం చేపట్టేందుకు తాత్కాలిక రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూములు కోల్పోతున్న రైతులతో అధికారులు జరిపిన చర్చల్లో భూమి లీజు కౌలు ఒప్పందం కుదిరినట్లు ఆర్డీఓ కొమురయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తాత్కాలిక రైల్వేట్రాక్ నిర్మాణం కోసం 2సంవత్సరాలు భూమి లీజు కోసం రైతులకు ఎకరాకు సంవత్సరానికి కౌలు రూ.1,40,000, ఒక్కో మామిడిచెట్టుకు రూ.3,959 ప్రభుత్వం చెల్లిస్తుందని, దీనికి రైతులు అంగీకారం తెలిపినట్లు ఆయన వెల్లడించారు. సమావేశంలో డోర్నకల్, గార్ల తహసీల్దార్లు కె.స్వాతిబిందు, ఈ



మాట్లాడుతున్న ఆర్డీఓ కొమురయ్య

రాము, ఎస్సార్‌ఎల్‌ఐపీ ఈఈ శ్రీనివాసాచారి, డీఈ వెంకన్న, హెచ్‌ఓ అనితశ్రీ, ఏఓ రామారావు, డీటీ వీరన్న, ఏఈ కిషోర్, రైతులు హరీశ్, ఇందిర, జామ్లా, సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.